మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం । 4 । ఆగస్టు । 2023 । పేజీలు : 8



# అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలు సీజ్



ఎలిగేడు,ఆగస్టు 03 మనం న్యూస్ : ఎలిగేడు మండలం శివపల్లి గ్రామశివారులో బోడగుట్ట నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను గురువారం సీజ్ చేసి జూలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తహసీల్దార్ జే స్వర్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికులు మా ట్లాడుతూ ప్రజాప్రతినిధులు అండతో కొంతకాలంగా బోడగుట్ట నుండి అక్ర మంగా మట్టిని తరలిస్తున్నారని అధికారు లకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిం చడం వల్లనే మట్టి మాఫియా ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తూ అమ్ముకుంటున్నారని ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామన్నారు.

# 108 అంబులెన్స్‌లు, అమ్మ ఒడి వాహనాలను ప్రారంభించిన కలెక్టర్



## డిసెంబరు నాటికల్లా సింగరేణిలో

# నాలుగు కొత్త ప్రాజెక్టులు ప్రారంభం

- వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్త ప్రాజెక్టుల నుండి 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

- కొత్త ప్రాజెక్టుల కోసం 90 శాతం పనులు పూర్తి

- కొత్తగా చేపట్టనున్న నైనీ ఒసి,వీకే కోల్ మైన్, రొంపేడు ఒసి,గోలేటి ఓపెన్ కాస్ట్ లపై చైర్మన్,ఎండీ ఎన్.శ్రీధర్ సమీక్ష




రామగిరి,ఆగస్టు 03 మనం న్యూస్ : సింగరేణి సంస్థ కొత్తగా చేపట్టనున్న నాలుగు ఓపెన్ కాస్ట్ గనులను డిసెంబరు నాటికల్లా ప్రారంభించాలని,వచ్చే ఏడాది ఈ ప్రాజెక్టుల నుండి నిర్దేశిత 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని సంస్థ చైర్మన్ ,ఎండీ ఎన్.శ్రీధర్ దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం '3వ తేదీన) ఆయన సింగరేణి సంస్థ చేపట్టనున్న కొత్త గనులపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ ఆర్థిక సంవత్సరం చివరలో ప్రారంభించాల్సి ఉన్న నైనీ బొగ్గు(ఒడిశా రాష్ట్రం),వీకే కోల్ మైన్(కొత్తగూడెం ఏరియా),రొంపేడ్ ఓపెన్ కాస్ట్(ఇల్లందు ఏరియా),గోలేటి ఓపెన్ కాస్ట్(బెల్లంపల్లి ఏరియా) లకు సంబంధించిన అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌కు అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో అక్కడ నిర్మించాల్సిన సీహెచ్పీ,ప్రధాన రైలు మార్గం నుండి సీహెచ్పీ వరకు నిర్మించవలసి ఉన్న రైల్వేసైడింగ్,ఈ ఏడాది చివరి నుంచి ఉత్పత్తి అవుతున్న బొగ్గును రైల్వేసైడింగ్ వరకు రవాణా జరపటానికి సంబంధించిన కాంట్రాక్టు పనితదితర అంశాలపై చర్చించారు. త్వరలోనే తాను, డైరెక్టర్లు ఒడిశా అధికారులను కలిసి మిగిలి ఉన్న ఆర్ అండ్ ఆర్ సమస్య,చెట్ల తొలగింపు అంశాలపై చర్చిస్తామని వివరించారు. ఈ పనులన్నీ డిసెంబర్ లోగా పూర్తవుతాయని,జనవరి నుండి ఉత్పత్తి ప్రారంభించాలని,వచ్చే ఏడాది పూర్తిస్థాయిలో గనికి నిర్దేశించిన 100 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో ప్రారంభించనున్న వీకే కోల్ మైన్,ఇల్లెందు ఏరియాలో ప్రారంభించాల్సి ఉన్న మిగతా 2లో..

## డిసెంబరు నాటికల్లా సింగరేణిలో

# నాలుగు కొత్త ప్రాజెక్టులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి..

రొంపేడు ఓపెన్ కాస్టు గనులకు సంబంధించి ఇంకా రావాల్సి ఉన్న అటవీ అనుమతులను అక్టోబర్ నాటికల్లా సాధించాల్సి ఉంటుందని,ఈ గనుల్లో కూడా డిసెంబర్ నుండి ఉత్పత్తి ప్రారంభించాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది వీకే కోల్ మైన్ నుండి 40 లక్షల టన్నుల బొగ్గు,రొంపేడు ఓపెన్ కాస్ట్ గని నుండి 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గోలేటి ఓపెన్ కాస్టు గనికి సంబంధించి ఇంకా ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్న అటవీ అనుమతు ల కోసం ఇప్పటినుండి గట్టి ప్రయత్నం చేయాలని ఈ గని నుండి కూడా వచ్చే జనవరి నెల నుండి ఉత్పత్తి ప్రారంభించాలని వచ్చే ఏడాది 35 లక్షల టన్నుల ఉత్పత్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నాలుగు గనుల నుండి వచ్చే సాధించే 200 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తి వల్ల సింగరేణి ఉత్పత్తి లక్ష్యాలు అత్యుత్తమ స్థాయికి చేరుతాయన్నారు. సంస్థ డైరెక్టర్లు ఏరియా జనరల్ మేనేజర్లు ఎప్పటికప్పుడు ఈ గనులకు సంబంధించిన ప్రభుత్వ పరమైన అనుమతులపై తమ పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లతో సంప్రదిస్తూ వాటిని సత్వరమే పొందాలన్నారు. కొత్త గనులకు సంబంధించి ఓవర్ బర్డెన్ తొలగిం పుకై ఇప్పటికే అవసరమైన కాంట్రాక్టు పనులను అప్పగించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న యంత్రాల సమకూర్పు తదితర అంశాలపై అనుమతుల ను వెంటనే ఇవ్వడం జరుగుతుందన్నారు.

కొత్త గనులను అనుకున్న సమ యానికి ప్రారంభించడం కోసం ఉన్నత స్థాయి అధికారులు,ఏరియాలో జన రల్ మేనేజర్లు జట్టుగా పనిచేస్తూ మిగిలిన అన్ని అనుమతులు ముందస్థుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. అలాగే రానున్న ఐదు సంవత్సరాలలో ప్రారంభించాల్సి ఉన్న కొత్త గనులపై కూడా అంశాల వారీగా చర్చించారు. సమావేశం సంస్థ డైరెక్టర్లు ఎన్.బలరామ్(ఫైనాన్స్ పర్సనల్),ఎన్ వి కె శ్రీనివాస్(ఆపరేషన్స్), జి.వెం కటేశ్వర్‌రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్),అడ్వైజర్ మైనింగ్ డి.ఎన్.ప్రసాద్ ,అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్,జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఎం.సురేష్, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు జక్కం రమేష్(సీపీపీ),జీఎం(పీపీ) సాయిబాబు, కార్పొరేట్ జీఎంలు,ఏరియా జనరల్ మేనేజర్లు ఆర్జీ–3 అండ్ ఏపి ఏరియా నుండి అర్జీ–3 జీఎం ఎన్ సుధాకరరావు,ఏపిఏ ఏరియా జీఎం కే.వెంకటేశ్వర్లు,ఎస్ వోటు జీఎం డీ.బైద్య,ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధా కృష్ణ,డిజిఎం ఐఈడీ కే.చంద్రశేఖర్,సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్



రామడుగు, ఆగస్ట్ 3 (మనం న్యూస్)ః రామడుగు మండలం లోని గోపాల్రావుపేట జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తోన్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ కర్ర సత్యప్రసన్న గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు వారానికి మూడు సార్లు గుడ్లు పెట్టడాన్ని, మిగతా రోజులలో రాగి జావ ఇవ్వడాన్ని తెలుసుకొని వంట కార్మికులను అభినందించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి, సమాజానికి నుంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డ్ మెంబర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ బాబు



ఇల్లందకుంట, ఆగస్టు 3 (మనం న్యూస్)ః ఇల్లందకుంట తహసీల్దార్‌గా గట్ల రమేష్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సురేఖ సిద్దిపేట జిల్లాకు బదిలీ కాగా మహబూబాద్ జిల్లాలో విధులు నిర్వహించిన రమేష్ బాబు ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ రవి, శశి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



## తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రజని

జమ్మికుంట, ఆగస్టు 3 (మనం న్యూస్): జమ్మికుంట తహసిల్దార్‌గా రజిని రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన బండి రాజేశ్వరి ములుగు జిల్లాకు బదిలీపై వెళ్లగా, ధర్మసాగర్ మండలంలో విధులు నిర్వర్తించిన రజిని రెడ్డిని ఇక్కడకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సమ్మయ్య, టౌన్ ఆర్ఐ తిరుపతి, రూరల్ ఆర్ఐ సంతోష్, ఎఎస్ఓ హైమావతి, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కెసిఆర్, రసమయి చిత్రపటాలకు పాలాభిషేకం



శంకరపట్నం, ఆగస్టు 3 (మనం న్యూస్)ః రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని హర్షిస్తూ గురువారం శంకరపట్నం మండలం వంకాయ గూడెంలోని పంట పోలాల్లో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే రసమయి చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసినందుక కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో.. టార్పాలిన్ కవర్లు, వంట సామాగ్రి పంపిణీ



చిగురుమామిడి, ఆగస్టు 3 (మనం న్యూస్)ః ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో కూలిపోయిన ఇళ్లను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్లు దెబ్బతిన్న పది మంది నిరుపేదలకు చెందిన వారికి టార్పాలిన్ కవర్లతో పాటు వంట సామాగ్రి, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలతోపాటు ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో కూడా వాధి బారిన పడ్డ వారికి నిత్యావసర సరుకులు అందజేసి వారిని ఆదుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపిటిసి సభ్యులు మెడబోయిన తిరుపతి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ పూట్కూరి రాధాకృష్ణారెడ్డి, వార్డ్ సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం



కొత్తపల్లి, ఆగస్టు 3 (మనం న్యూస్)ః జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నులిపురుగుల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ 14 సంవత్సరాలలోపు పిల్లలకు నులి పురుగుల సమస్య తీవ్రంగా ఉంటుందన్నారు. పిల్లలు తీసుకున్న ఆహారాన్ని వారి శరీరానికి అందకుండా ఇవి నిర్వీర్యం చేయడంలో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. దీని ద్వారా పిల్లలకు సరైన పోషక విలువలు అందక బలహీనంగా తయారవుతారని, శరీరక ఎదుగుదలను ఇవి నిరోధిస్తాయని అందువల్ల వీటి నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పిల్లలకు మందులు వేయడం ద్వారా నులి పురుగులను పూర్తిగా నిర్మించవచ్చు అని తెలిపారు. అన్ని పిహెచ్సి కేంద్రాల్లో లభించే నులిపురుగుల నివారణ మాత్రలను పిల్లలకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పీహెచ్సీ సూపర్వైజర్ చంద్ర లీల, ఏఎన్ఎం ఉమ, ఆశ వర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లు, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి

# అవసరమైన చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 3 (మనం న్యూస్): జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, అదనపు ఎస్పి అచ్చేశ్వరరావుతో కలిసి సి ఐ లు, తహసిల్దార్లు, ఎస్ ఐ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో గతంలో జరిగిన ఎన్నికలలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వారీగా జరిగిన పోలింగ్ శాతాన్ని పరిశీలించాలని, తక్కువ పోలింగ్ శాతం నమోదైన కేంద్రాలు, పార్టీల మధ్య గొడవలు జరిగి ధ్వంసమైన పోలింగ్ కేంద్రాలు, భద్రతాపరమైన సమస్యలు ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. రాబోయే ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లతో ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు రాజేశ్వర్, సురేష్, అదనపు ఎస్ పి శ్రీనివాస్, కరుణాకర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ కాల్పుల ఘటనలో

# ప్రధాన నిందితుని అరెస్ట్





కరీంనగర్ క్రైం, ఆగస్టు 3 (మనం న్యూస్): మానకొండూర్ మండల కేంద్రంలో జరిగిన తుపాకీ పేలుడు సంఘటనలో ప్రధాన నిందితుడిని గురువారం పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ ఘటనలో మరో నిందితుడిని ఇదివరకే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి సుబ్బారాయుడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. ఆయన కథనం మేరకు గోదావరిఖనిలోని జిఎం కాలనీకి చెందిన వీణవంక సాయితేజ (27) చెల్లెలు ఆత్మహత్య చేసుకోవడానికి మానకొండూరుకు చెందిన భాషబోయిన అరుణ్ (35) ప్రధాన కారకుడని మనసులో కక్షపెంచుకున్నాడు. అతని స్నేహితులైన మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన కందుల ప్రదీప్ (25), భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రాంతానికి చెందిన పాల మల్లేశం లతో కలిసి గత ఏప్రిల్ 19న హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై మానకొండూరుకు వచ్చారు. అదే రోజు రాత్రి 10 గంటల ప్రాంతంలో అరుణ్ పై ఢిల్లీలో అక్రమంగా కొనుగోలు చేసిన నాటు తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ దాడిలో నాటు తుపాకీ పేలకపోవడంతో భాషబోయిన అరుణ్ ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సంఘటనలో నిందితుడు పాల మల్లేశం ను గతంలోనే అరెస్ట్ చేయగా, ఈ కేసు లో ప్రధాన నిందితుడైన వీణవంక సాయితేజ కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు మానకొండూరు ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఒక నాటు తుపాకీ, రెండు తూటాలను స్వాధీన పరుచుకున్నారు. సాయితేజపై హైదరాబాద్ నగరంలోని అల్వాల్ , నల్లకుంట మంచిర్యాల జిల్లా జైపూర్, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పోలీస్ స్టేషన్ లలో మత్తు, మాదక పదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన పలు కేసులు నమోదయ్యాయి. సంచలనం సృష్టించిన ఈ ఘటనలో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన మానకొండూర్ ఇన్స్పెక్టర్, సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు అభినందించారు.



## పిచ్చి మొక్కలు తొలగించిన బిజెపి నాయకులు

రామకృష్ణాపూర్,ఆగష్టు 03 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ భారతీయ జనతా పార్టీ ఎస్ సి మోర్చా పట్టణ అధ్యక్షులు బంగారు ప్రసాద్ ఆధ్వర్యంలో సూపర్ బజార్ లోని బాలికల గురుకుల పాఠశాల అవరణలో పిచ్చి చెట్లు పెరిగి పాములు సంచరిస్తుండడంతో బి జె పి నాయకులు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్,సీనియర్ నాయకలు అరుముళ్ల పోశం,ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎల్పుల సత్యనారాయణ, మాస్ సత్యనారాయణ,ఎస్ సి మోర్చా నాయకులు దొంతమల శ్యాం,షోషల్ మీడియా పట్టణ ఇంచార్జ్ వేముల అశోక్, జంగంపల్లి మల్లయ్య,పాల రాజయ్య, వైద్య శ్రీనివాస్ ,ముద్దసాని శ్రీనివాస్,కంద్దికట్ల వెంకటేష్, బి జె వై ఎం నాయకులు ఓరుగంటీ సాయి తదితరులు పాలుగోన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

రామకృష్ణాపూర్,ఆగష్టు 03 (మనం న్యూస్):రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో జాతీయ నులిపురుగు నిర్మూలన దినోత్సవం సందర్భంగా విధ్యారులకు వైద్య ఆరోగ్య శాఖ పంపిణీ చేసిన అల్బెండజోల్ టాబ్లెట్ లను తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ అందించారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రేమలత రాజేష్,ఆశా కార్యకర్త కృష్ణ కుమారి పాల్గొన్నారు.



## తహసిల్దార్‌గా సమ్మయ్య భాధ్యతలు స్వీకరణ



శంకరపట్నం, ఆగష్టు 3( మనం న్యూస్): శంకరపట్నం మండలం తహసిల్దారుగా ఎస్ సమ్మయ్య భాధ్యతలు గురువారం స్వీకరించారు. శంకరపట్నం మండలం తాసిల్దారుగా విధులు నిర్వహించిన గూడూరి శ్రీనివాసరావు కు అడిషనల్ కలెక్టర్ గా పదోన్నతి పొందగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి లో తాసిల్దారుగా విధులు నిర్వహించిన సరిగోమ్ముల సమ్మయ్యను శంకరపట్నం తహసిల్దారుగా నియమించారు.

## ఓబీసీ 8వ మహాసభను విజయవంతం చేయండి

### బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్

### చలో తిరుపతి గోడపతుల ఆవిష్కరణ




మందమర్రి ఆగష్టు 3( మనం న్యూస్): ఈనెల 7న తిరుపతిలో నిర్వహించే అఖిల భారత జాతీయ ఓబీసీ 8వ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షుడు కొండ్డీల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద చలో తిరుపతి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని 54 శాతం ఉన్న బీసీలకు ఆర్థిక సమానత్వం, సామాజిక రాజకీయ సమానత్వంకల్పించాలని ఆయన అన్నారు.వృత్తులు వేరైనా బీసీలమంతా ఒక్కటే అని దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమ రాజకీయ నిర్మాణం కోసం ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం యువజన పట్టణ అధ్యక్షులు ఊడారపు శేఖర్. వడ్డెర సాగర్. జమాల్పురి నర్సోజి. బల్ల శంకర్. ఎండి కలీం. దేవరపల్లి ప్రభాకర్. మహారాజు సంపత్. తడిగొప్పుల రవీందర్. ఈదుల పురం రాజు. పోలు సంపత్. తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న దర్శించుకున్న కరీంనగర్ ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి



వేములవాడ, ఆగస్ట్ 3, (మనం న్యూస్): కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని గురువారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం ప్రొఫెసర్ గోపాల్ రెడ్డికి నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. అనంతరంఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ శాలువాతో సత్కరించి, లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ సంకెపల్లి పవన్ కుమార్, ఆలయ సిబ్బంది వున్నారు.

# కోల ఆదిత్య జ్ఞాపకార్థం పాఠశాలకు విరాళం

## గది నిర్మాణానికి రూ. 8లక్షలు అందించిన కోల అన్నారెడ్డి

కరీంనగర్, ఆగస్టు 3(మనం న్యూస్): కరీంనగర్ రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి కమిటి బాధ్యులు, రెడ్‌క్రాస్ సొసైటి సభ్యులు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి దంపతులుతమ కుమారుడు కోల ఆదిత్య జ్ఞాపకార్థం గురువారం నగరంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ లోనూతనంగా నిర్మిస్తున్న భవనంలో తరగతి గది నిర్మాణానికి రూ. 8లక్షలు విరాళంగా అందజేసి వారి ఉదారతను చాటుకున్నారు. ఈ సంద ర్భంగా అన్నారెడ్డి మాట్లాడుతూ తమ కుమారుడు ఆదిత్య అకాల మరణం తమ జీవితాల్లో చీకట్లు నింపినప్పటికి పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లల జీవితాల్లో విద్యా వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఆదిత్య పేరున తరగతి గది నిర్మాణానికి ఈ విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. రూ. 8లక్షల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళికి అన్నారెడ్డి అందించగా స్కూల్ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, ఎలగందుల సత్యనారాయణ, పాక పావన కృష్ణ, డా. ఎలగందు ల



శ్రీనివాస్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాలు

వీణవంక-ఆగష్టు 03(మనం న్యూస్) : మండలంలోని కొండపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా డాక్టర్ వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు ,ముర్రుపాలు ల ప్రాముఖ్యత గూర్చి గర్భిణీస్త్రీలకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామగుండం రాజ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యారాలు రమ, ఎంపిహెచ్ఓ రమేష్, ఆరోగ్యకార్యకర్తలు రాజమణి, మాధవి, స్వరూప, శారధ, జయంతి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

### టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ హరీష్



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 3 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలుగు దేశం పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ అయిత హరీష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా హుజురాబాద్ నియోజకవర్గం లో భారీ వర్షం కురిసిందని , ఈ కారణంగా పలు చెరువులు నిండి, మత్తడులు పడడంతో పాటు కుంటలు తెగిపోయి చాలా మేరకు పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. పలు ప్రాంతాల్లో వరద బాగా రావడంతో వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని తెలిపారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇప్పించాలని ఆయన కోరారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పంట వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపించడంతో పాటు నష్టపరిహారం తొందరగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రామగిరి అంకుస్, ప్రతాపరాజు, ఫయాజ్, ఇల్లందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నులి పురుగులతో రక్తహీనత

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి,ఆగస్టు 03 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు చిన్న పిల్లలకి అలెక్బండజోల్ మాత్రలను అందించడం జరిగింది. నులిపురుగుల వలన చిన్నపిల్లలలో రక్తహీనత,ఎప్పుడు అలసట ఉండటం,శారీరక పెరుగుదల, మానసిక అభివృద్ధిలో మందకోడిగా ఉంటారు. ఈ మాత్రలు వలన వీటిని నిరోధించవచ్చని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రజిత,అంగన్వడి టీచర్ పల్లె అమర,తొగారు.పాపమ్మ,ఆశ వర్కర్ మెడ స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ప్రకటనతో లక్షల కుటుంబాలకు మేలు



వీణవంక-ఆగష్టు 03(మనం న్యూస్): రాష్ట్రముఖ్యమంత్రి కెసీఆర్ రైతులకు రుణమాఫీ నిర్ణయం పట్ల దాదాపు 29లక్షలకు పైగా రైతు కుటుంబాలు లబ్ధిపొందుతారని భారత రాష్ట్ర సమితి నాయకులు, బొంతుపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్‌రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండలంలోని బొంతుపల్లి గ్రామంలో కెసీఆర్ చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసీఆర్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతున్న ఘనత ముఖ్యమంత్రి కెసీఆర్‌కే దక్కుతుందన్నారు.

## మరింత సులభంగా పెన్షన్ సెటిల్మెంట్



రామగిరి,ఆగస్టు 03 మనం న్యూస్ : సింగరేణి సంస్థ ఆర్జీ-3,ఏపీఏ ఏరియా లోని వివిధ గనులు,విభాగాలలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మాజీ ఉద్యోగులకు సిఎం పి ఎఫ్ రీజినల్ కమిషనర్,రామగుండం వారు పెన్షన్ దారుని డిపెండెంట్ (భార్య లేక భర్త) పెన్షన్ సెటిల్మెంట్ సులభతరం చేయుట కొరకు ఈ క్రింద సూచించిన పత్రములు సంభందిత గని/ విభాగాలలో సమర్పించవలెనని తెలియజేశారు. 1 భార్య,భర్త ఆధార్ కార్డు కాపీలు,2 పెన్షన్ దారుని జాయింట్ ఖాతా పుస్తకం కాపీ (ఫార్మర్ ఆర్ సర్వైవర్),3 జాయింట్ ఫోటోలు-3 పాస్ పోర్ట్ సైజ్ (గని/ విభాగ అధిపతి ద్వారా ధ్రువీకరించబడిన) పైన తెలుపబడినవి కేవలం పెన్షన్ దారుని డిపెండెంట్(భార్య లేదా భర్త) పెన్షన్ సెటిల్మెంట్ సులభతరం చేయుటకు మాత్రమేనని ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది

### ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు



రామగిరి,ఆగస్టు 03 మనం న్యూస్: ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఆన్ ఫిట్ అయిన ఉద్యోగుల డిపెండెంట్ లకు ముగ్గురికి కారుణ్యా నియామకాల పత్రాలను గురువారము జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఏపిఏ జీఎం కే.వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని,చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గౌర్హాజరు కావద్దని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిఖణతో,పనినేర్చుకొని,కలిసి కట్టుగా పనిచేసి ముందు ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు మీతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికే ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య,డివైపి ఎంలు ఎం.రవీందర్‌రెడ్డి,కే.మారుతి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని చంపిన కసాయి కొడుకు అరెస్ట్



తిమ్మాపూర్, ఆగస్టు 3 (మనం న్యూస్): తల్లి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీదకు చేయడం లేదనే కోపంతో కన్న తల్లిని చంపిన నిందితున్ని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై ప్రమోద్ రెడ్డిలు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. వారి కథనం మేరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంటకు చెందిన మృతురాలు తమ్మనవేణి కనకమ్మను 20 సంవత్సరాల క్రితం భర్త వదిలి వెళ్లడంతో కుటుంబ బాధ్యతలను తనే మోస్తూ వస్తోంది. ఆమె పేరిట ఉన్న 1.20 ఎకరాల భూమిని ఆమె కొడుకు వినోద్ (35) పేరిట రిజిస్ట్రేషన్ చేయించింది. గోపాల్‌పూర్‌లో ఉన్న రెండు ఎకరాల భూమిని తన పేరిట చేయించాలంటూ గత సంవత్సర కాలం నుండి ఒత్తిడి చేస్తూ, ఆమె నిరాకరించడంతోఇంటి నుంచి వెళ్ళగొట్టాడు. అనంతరం తల్లి పేరు మీద ఉన్న ఆస్తిని అక్కా చెల్లెళ్ళు కాజేస్తారని భావించిన నిందితుడు, కనుకమ్మ గోపాల్‌పూర్‌లో వ్యవసాయ పనులు చేస్తుండగా అక్కడకు చేరుకున్న వినోద్ పారతో ఆమె తలపై బాదగా అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు ఒక ద్విచక్ర వాహనం, హత్య చేయడా నికి ఉపయోగించిన ఒక పారను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## బీసీ మండల యువజన అధ్యక్షుడిగా చొప్పరి సంతోష్



సుల్తానాబాద్,ఆగస్టు 03 మనం న్యూస్ : బలహీన వర్గాల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో యువకులు అధిక సంఖ్యలో చేరాలని పెద్దపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లి పట్టణంలో సుల్తానాబాద్ మండల బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా చొప్పరి సంతోష్‌కు నియామక పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తాడూరి శ్రీమన్నారా యణ మాట్లాడుతూ 52 శాతం వాటా గలిగిన బలహీన వర్గాల వారికి రాజ్యా . దికారంలో సరియైన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన చెందారు. యువకులు ముఖ్యంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘములో చేరి రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షు లు ఆర్ కృష్ణయ్య ఆశయాలను ముందు కు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా చొప్పరి సంతోష్ మాట్లాడుతూ తన నియామకంకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్ గౌడ్;రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వింజమూరు సురేష్,రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు గుండారపు శ్రీనివాస్ ,పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గాజుల రమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు వరకోలు భూమయ్య,సుల్తానాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు కూకట్ల నాగరాజు,పొన్నం శ్రీనివాస్‌గౌడ్‌లకు చొప్పరి సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ



ఎలిగేడు,ఆగస్టు 03 మనం న్యూస్ : ఎలిగేడు ప్రభుత్వం ఇటీవల తహసీల్దార్ బదిలీలలో జగిత్యాల జిల్లా కుడిమేల తహసీల్దార్‌గా పనిచేసిన జే.స్వర్ణ ఎలిగేడుకు బదిలీ కాగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

### సర్పంచ్ తుంగని సమ్మయ్య యాదవ్

ముత్తారం,ఆగస్టు 03 మనం న్యూస్ : విద్యార్థులకు ఆల్టెండజోల్ మాత్రలు తప్పనిసరి అని సర్పంచ్ తుంగని సమ్మయ్య యాదవ్ అన్నారురర. గురువారం ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ముత్తారం ప్రాథమిక వైద్యుడు అమరేందర్,వైద్య సిబ్బందితో కలిసి పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ సమ్మయ్య యాదవ్,ఎంపిటిసి గీతారాణి బాలాజీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నులి పురుగులతో మనిషి ఎదుగుదల ఉండదని,ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుం డా విద్యార్థి దశ నుంచే డాక్టర్లు సూచించిన మేరకు మందులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మద్దెల దివాకర్,పాఠశాల ఎస్ఎం సి చైర్మన్ పాంచాల చక్రపాణి,వార్డు సభ్యుడు అశోక్,ఏఎన్ఎం సునీతతో పాటు ఆశ వర్కర్లు,సరిత,సుజాత,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా

### మంథని జెఎన్టియులో ప్రత్యేక క్యాంపు

రామగిరి,ఆగస్టు 03 మనం న్యూస్ : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మంథని జేఎన్టీ యు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఇట్టి క్యాంపును కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగులు కలిగి ఉన్న పిల్లలు పౌషకాహారలోపం,రక్తహీనతతో నిత్యం అలసటగా ఉంటారని,శారీరక పెరుగుదల,మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి అల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవాలని సూచించారు. 200 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విభాగ అధిపతి దుర్గారావ్,ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, డిస్పె న్సరీ ఇంచార్జి బత్తుల రమేష్,పిహెచ్సి సిబ్బంది,డిస్పెన్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతు తెలియజేసిన బిజెపి నాయకులు ఏగోలపు సదయ్యగౌడ్



కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు 03 మనం న్యూస్ : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గత 29 రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన బిజెపి నాయకులు ఏగోలపు సదయ్యగౌడఖ్ అనంతరం కార్మికులతో సహపంక్తి భోజనం చేశారు. బిజెపి నాయకులు ఏగోలపు సదయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైందని తమ హక్కులను నెరవేర్చాలని,జీవో నెం.51 ని సవరించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,గ్రామసిబ్బందిని పర్మినెంట్ చేయాలి.కనీస వేతనం 19500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గ్రామపంచాయతీ వ్యవస్థ నిర్వీర్యంగా ఉన్న గ్రామపంచాయతీ పాలన పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నడుస్తుంది.గ్రామ పంచాయతీ కార్మికులకు ఇస్తున్న వేతనం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 15 వ వార్షిక సంవత్సరం నిధులు నుండి ఇస్తున్నారని గుర్తుచేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎర్రవెల్లి ముత్యంరావు,ఎండి ఖాజ,కలవేన గట్టయ్య, దోడ్ల రాజబాబు,ఎండి గౌసొద్దీన్,విట్టం సంపత్,మామిడి సుజాత, కన్నూరి రాజేశ్వరి,అర్రెపల్లి లక్ష్మి,పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. బిజెపి నాయకులు బైరి కుమార్,గోలి శ్రీకాంత్,గుడ్ల నరేష్,కొయ్యడ సతీష్‌గౌడ్,బొట్టు శేఖర్‌గౌడ్,రామోజుల వెంకటేశ్వర్లు,తగరపు రమేష్,యట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజలు శ్రేయస్సు కోరే వ్యక్తి మల్లన్న

సుల్తానాబాద్,ఆగస్టు 03 మనం న్యూస్ : నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే వ్యక్తి కో ఆప్షన్ సభ్యులు గొట్టం మల్లయ్య అని ఎంపీపీ పొన్నమనేనని బాలా జీరావు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ అన్నారు. గురు వారం సుల్తానాబాద్ మండలం కేంద్రంలోని కో ఆప్షన్ సభ్యులు కీర్తిశేషులు గొట్టం మల్లయ్య జన్మదినం పురస్కరించుకొని జన్మదిన వేడుకలను నిర్వహిం చారు. అనంతరం వారి గృహంలో మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గొట్టం మల్లయ్య జీవించి ఉన్నంత కాలం ప్రజల కోసమే ఆలోచించే వారుని పదవిలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల సమస్యలపై స్పందించే వారన్నారు. ప్రజాసమస్యలే లక్ష్యంగా ఉన్న మల్లయ్య నేడు మన మధ్యన లేకపోవడం బాధాకరమని ఆయన పేరు మీద వారి శ్రీమతి కౌన్సిలర్ గొట్టం లక్ష్మి కుమారుడు మహేష్ సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. నేడు మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం కార్మికులతో పాటు సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత కృష్ణ,మాజీ జెడ్పిటిసి ఐల రమేష్,ట్రినిటి విద్య సంస్థల చైర్మన్ ప్రశాంత్ రెడ్డి,కౌన్సిలర్లు పారుపల్లి జ్ఞానేశ్వరి





గుణపతి,కూకట్ల గోపాల్ యాదవ్,అనుమాల అరుణ బాపురావు,పసిడ్ల మమత సంపత్,గుర్రాల శ్రీనివాస్,మమ్మద్ నిషాద్ రఫీక్,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బోయిని రాజమల్లయ్య,తుమ్మ రాజ్ కుమార్, ఆరపల్లి సర్వేశ్,వాహీద్ రఫీక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైతు రాజును చేసేందుకే రుణమాఫీ

**- దేశానికి అన్నం పెట్టే రైతుకు ప్రభుత్వం అండ**

**- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

సుల్తానాబాద్,ఆగస్టు 03 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేసే సంకల్పంలో భాగమే రైతు రుణమాఫీ అని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు,మున్సిపల్ చైర్పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కాసర్ల అనంతరెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు పురం ప్రేమ్‌చందర్‌రావులతో పాటు పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ స్థాయికి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువెళ్లాలని సంకల్పంతో రాష్ట్రంలో రైతు రుణామాఫీని చేపట్టి రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి ఎనలేని కృషి చేస్తున్నారని రైతులకు అడుగు మంద నుండి మొదలుకొని పంట పండించి చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేపడుతూ వారికి అండగా నిలుస్తున్నారని కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనని చేతులెత్తేసిన సందర్భంలో దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రం రైతుకు అండగా నిలిచి రైతు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసిందని అలాగే రైతుకు రైతు బీమా ను అందిస్తూ వారి కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారని పేర్కొన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తుంటే కాంగ్రెస్ నాయకులు మూడు గంటలు విద్యుత్ చాలని రైతులపై ఉన్న కపట ప్రేమను చూపెట్టారని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుల శ్రేయస్సు దేయంగా రైతన్నను రాజును చేయడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని రానున్న రోజుల్లో రైతుకు అన్ని రకాలుగా అండగా నిలిచి



వారి సంక్షేమమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మాజీ జెడ్పీటిసి ఐల రమేష్,పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి,రైతు సమన్వయ సమితి కన్వీనర్ బోయిని రాజమల్లయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదాసి చంద్రమౌళి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, తిప్పారపు దయాకర్,తాళ్లపల్లి మనోజ్‌గౌడ్,కౌన్సిలర్లు పారుపల్లి జ్ఞానేశ్వరి,పసిడ్ల మమత,రేవెల్లి తిరుపతి, మండలంలోని సర్పంచులు,ఎంపీటీసీలు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ



ఇల్లందకుంట, ఆగస్టు 3 (మనం న్యూస్): మండలంలోని శ్రీరాముల పల్లి కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, డాక్టర్ తులసీదాస్‌ల ఆధ్వర్యంలో గురువారం అల్బెండ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయురాలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన బిజెపి నాయకులు



మానకొండూర్, ఆగస్టు 3 (మనం న్యూస్): మానకొండూరు సబ్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కదిరే శ్రీకాంత్‌ను బిజెపి మండల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణాచారి, మండల ప్రధానకార్యదర్శులు సోన్నాకుల శ్రీనివాస్,వంగల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్, బీజేవైఎం మండలాధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఓబిసి మోర్చ మండలాధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, నాయకులు రాపాక మహేందర్, ఆడెల్లి సంపత్, గడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, బోయినపల్లి, పాడి చిత్రపటాలకు పాలాభిషేకం



జమ్మికుంట, ఆగస్టు 3 (మనం న్యూస్): రైతులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కనపర్తి లింగారావుల ఆధ్వర్యంలో రైతులు ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు బండి కుమార్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గంగార ప్రదీప్ రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు కస్తూరి రాములు జమ్మికుంట హమాలి వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు ఒల్లాల శ్రీనివాస్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కస్తూరి శ్రీనాథ్ సోషల్ మీడియా అధ్యక్షులు మహమ్మద్ రహమాన్ బి.ఆర్.ఎస్ వి అధ్యక్షులు పంజాల ప్రవీణ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ వార్డ్ మెంబర్లు, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు అప్పాల శ్రీధర్, బండి నాగరాజు, బోనగని శ్రీనివాస్, అప్పాల మధు, కాగిత లింగారెడ్డి బెంబూరి రాజు, బెంబూరి సురేష్ , కార్యకర్తలు రైతు సోదరులు, గ్రామ ప్రజలు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బిడ్డకు తల్లి పాలు శ్రేష్టం

**ఎంపిపి వినీత**



చిగురుమామిడి, ఆగస్టు 3 (మనం న్యూస్): పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేష్టమని చిగురుమామిడి ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం మండంలోని సుందరగిరి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తరపున గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందిస్తోన్నట్లు తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు కూడా అంగన్వాడి సెంటర్ల ద్వారా పోషకాహారం అందించడం జరుగుతుందని అంగన్వాడి సెంటర్ ద్వారా అందించే ఆహార పదార్థాలను వృధా చేయకుండా వాటిని పిల్లలకు అందించి ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని తెలిపారు. జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ మారుతున్న కాలం దృష్ట్యా తీసుకునే ఆహారంలో లోపం వల్ల తల్లికి గాని బిడ్డకు గాని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో తల్లులు ప్రభుత్వం అందించే పోషకాహారం తీసుకోవడం ద్వారా పిల్లలకు పాల రూపంలో పోషక విలువలు అందించి వారు ఆరోగ్యవంతమైన వ్యక్తులుగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపీటీసీ సభ్యులు మెడబోయిన తిరుపతి, సిడిపిఓ సబిత కుమారి, మెడికల్ ఆఫీసర్ ధర్మానాయక్, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ, పల్లె దవాఖాన డాక్టర్ శ్రావణి, హోమియోపతి డాక్టర్ అప్సాన, పంచాయతీ కార్యదర్శి బోయినపల్లి రాజేశ్వరరావు, ఏఎన్ఎం నిర్మల జ్యోతి, అంగన్వాడీ టీచర్లు ఇల్లందుల రాజమణి, పెసరి రాజమణి, కక్కర్ల శోభ, సిఎ తాళ్లపల్లి వసంత, ఆశ వర్కర్లు, తల్లులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసిన గంగులను తక్షణమే భర్తరఫ్ చేయాలి

**- ఆస్తులు దక్కే వరకు దశలవారీగా పోరాటం**

**వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు సమద్ నవాబ్**




కరీంనగర్, ఆగస్టు 3 (మనం న్యూస్): కరీంనగర్ లోని వక్ఫ్ బోర్డు ఆస్తులను కబ్జా చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ను తక్షణమే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు సమద్ నవాబ్ డిమాండ్ చేశారు. ముస్లీంల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆక్రమణలకు గురైన వక్ఫ్‌బోర్డు ఆస్తులపై తక్షణమే విచారణ జరిపించి, అందుకు బాధ్యులైన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కఠిన చర్యలు చేపట్టాలని సవాల్ విసిరారు. గురువారం స్థానిక ఇందిరాభవన్‌లో డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ సెక్యులర్ ముసుగులో ముస్లీంలపై దండయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించాల్సిన మంత్రే భక్షకుడిగా మారాడని వ్యాఖ్యానించారు. వక్ఫ్ బోర్డు భూమిని కబ్జా చేయడానికే రేకుర్తిలోని పేద ముస్లింల ఇండ్లు కూల్చడానికేనా కమలాకర్ కు ఓటేసిందని ప్రశ్నించారు. గంగుల కమలాకర్ కబ్జా చేసిన ఖాజీపూర్ వక్ఫ్ భూమిని బేషరతుగా వక్ఫ్ బోర్డు కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. కబ్జా చేసిన భూమి వక్ఫ్‌బోర్డుదే అని ప్రకటించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంత్రి హైకోర్టులో కేసు వేసి, రెండు బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయల రుణాలను పొందారని సమద్ నవాబ్ ఆరోపించారు. ఆయన కబ్జా చేసిన భూమిని సాధించే వరకు దశల వారీగా పోరాటాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 108 అంబులెన్స్‌లు, అమ్మ ఒడి వాహనాలను ప్రారంభించిన కలెక్టర్

మంచిర్యాల, ఆగస్టు 3 (మనం న్యూస్): ప్రజల సౌకర్యం కోసం జిల్లాలో 108 అంబులెన్స్, అమ్మ ఒడి వాహనాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాల యాల భవన సముదాయం ఆవరణలో జిల్లాకు కేటాయించిన 7 అమ్మ ఒడి (102), 2 అంబులెన్స్ (108) లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.సి. సుబ్బారాయుడుతో కలిసి జండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర సేవల నిమిత్తం ప్రభుత్వం 108 అంబులెన్స్లనుప్రార ంభించిందని, ఈ వాహనాల ద్వారా ఎంతోమంది ప్రాణాలను రక్షించగలిగామని అన్నారు. జిల్లాలోని ప్రజలకు వైద్య సేవలను మరింత వేగవంతం చేసేందుకు ఈ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 108, 102 వాహనాల జిల్లా మేనేజర్ కొండల్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డా. ఫయాజ్, ప్రోగ్రాం అధికారి డా. నీరజ, ఉప వైద్యాధికారి డా. విజయ పూర్ణిమ, డా. విజయ నిర్మల, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు విశ్వేశ్వరరెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుందరగిరిలో ఉచిత వైద్య శిబిరం

చిగురుమామిడి, ఆగస్టు 3 (మనం న్యూస్): మండలంలోని సుందరగిరి గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో వర్షాకాల ప్రభావం వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఈ సీజనల్ కాలంలో ఆరోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ శిబిరాల ద్వారా ప్రయోజనం చేకూరుతోందన్నారు. జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతి మనిషి తీసుకునే ఆహారం వలన చాలా ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల రూపంలో వాతావరణంలో మార్పుల వల్ల జ్వరం తీవ్రత ఎక్కువగా ఉండి, అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాలలో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల సీజనల్ వ్యాధులను కట్టడి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపీటీసీ సభ్యులు మెడబోయిన తిరుపతి, సిడిపిఓ సబిత కుమారి, మెడికల్ ఆఫీసర్ ధర్మానాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, సెక్రెటరీ వూట్కూరి రాధాకృష్ణారెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఎం.ఎల్.ఎన్.రెడ్డి, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ, పల్లె



దవాఖాన డాక్టర్ శ్రావణి, హోమియోపతి డాక్టర్ అప్సాన, పంచాయతీ కార్యదర్శి బోయినపల్లి రాజేశ్వరరావు, ఏఎన్ఎం నిర్మల జ్యోతి, అంగన్వాడీ టీచర్లు ఇల్లందుల రాజమణి, పెసరి రాజమణి, కక్కర్ల శోభ, సిఎ తాళ్లపల్లి వసంత, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరారీలో ఉన్న ఖైదీ అరెస్టు

### 23 ఏళ్లకు అదుపులోకి తీసుకున్న పోలీసులు

వేములవాడ, ఆగస్ట్ 3, (మనం న్యూస్): జీవిత ఖైదు అనుభ విస్తూ జైలు నుండి పరారై, గత ఇరవైమూడేళ్ల నుండి తప్పించుకొని తిరుగుతున్న ఖైదీని వేములవాడ రూరల్ పోలీసులు పట్టుకొని వరంగల్ జైలుకి తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఖైదీ వివరాలు వెల్లడించారు. ఆయన కథనం మేరకు వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లెకు చెందిన సంద్రగిరి లింగయ్య భార్యను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ 2000 సంవత్సరంలో జైలు నుండి వచ్చి, గత 23 సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్నాడు. వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి పర్యవేక్షణలో సిఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ లక్‌పతి, సిబ్బంది సంపత్, శ్రీనివాస్, ఎల్లగౌడ్, అంజయ్యలతో కూడిన ప్రత్యేక బృందం ఆధునిక సాంకేతికత ఆధారంగా ఎల్లారెడ్డిపేట్ మండలంలో ఉన్న నిందితున్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం




వరంగల్ జైలుకు తరలించినట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన వేములవాడ రూరల్ సిఐ, సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



చిగురుమామిడి, ఆగస్టు 3 (మనం న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేశారని హర్షిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల రైతుబంధు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులు పెసరు రాజేశం బీసీ సెల్ అధ్యక్షులు హనుమాన్ల సత్యనారాయణ మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చెప్యాల నారాయణరెడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జక్కుల రవీందర్ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్ ఎంపిటిసి మెడబోయిన తిరుపతి హుస్నాబాద్,మార్కెట్ వైస్ చైర్మన్ రామోజీ రజిత మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామోజీ కృష్ణమాచారి గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్ కొమ్ము కొమురయ్య బుర్ర తిరుపతి శ్యాంకుర సంపత్ రెడ్డి బోయిన రమేష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా రైతు సంఘం నాయకులు కొమ్మర భూపతిరెడ్డి నాయకులు నాగేల్లి రాజిరెడ్డి అందె పరశురాములు మహంకాళి కొమరయ్య మాజీ సర్పంచ్ బెజ్జంకి ఎల్లయ్య ఆకుల మొగిలి దొనపాటి కృష్ణారెడ్డి వేల్పుల లక్ష్మణ్ బోయిని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారు



### సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెకె.మహేందర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 3 (మనం న్యూస్): బీఆరెస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రశ్నించిన వారిపై అన్యాయంగా కేసులు బనాయిస్తోందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెకె.మహేం దర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ తాము ఎక్కడ అధికారులను వాడుకోలేదని మాట్లాడంపై విస్మయం వ్యక్తం చేశారు. తంగళ్ళపల్లి మండలంలోని రాజకీయంగా ఎదుగుతున్న మునిగేల రాజు తండ్రిపై అక్రమంగా కేసు పెట్టారని ఆరోపించారు. అధికార యంత్రాంగాన్ని అదుపులో ఉంచుకున్న విషయంలో మంత్రి కేటీఆర్ సూటిగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా కేటీఆర్ కనీసం వరద బాధితులను పరామర్శించకపోవడం ప్రజా సంక్షేమంపై ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ చేసిన విమర్శలపై మండిపడ్డారు. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గలలో చెరువులకు గండ్లు పడిన విషయం వినోద్ కుమార్ కు తెలియకపోవడం బాధాకరమన్నారు. సిరిసిల్ల పట్టణంలోని వరద బాధిత ప్రాంతాల్లో గండి పడ్డ చిన్న బోనాల కొత్తచెరువు చూపించేందుకు తమ సిద్ధంగా ఉన్నామని దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. వేములవాడ నియోజకవర్గంలో కూడా కథలాపూర్ మండలంతో పాటు పలు ప్రాంతాల్లో చెరువులు గండ్లు పడి తెగిపోయాయని అన్నారు.

తెలుసుకొని విమర్శలు చేస్తే మంచిదని వినోద్‌కుమార్‌కు హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు రాలు కాముని వనిత, కాంగ్రెస్ నాయకులు అన్నదాస్ భాను, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 3 (మనం న్యూస్): ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికా, వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మల, ఎంపిపి ఇరుమళ్ళ రాణి కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### బిఆర్ఎస్, బిజెపి తోడు దొంగలు

### కాంగ్రెస్ నేతలు

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (మనం న్యూస్): నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారం కోసమే పని చేయాలని రాష్ట్ర ,జిల్లా నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం బాల్కొండ నియోజకవర్గంలోని లలిత ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముత్యాల సునీల్ రెడ్డి తోపాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ రెడ్డికి ఘనంగా ఆహ్వానం పలికారు. అంతకు ముందు ముత్యాల సునీల్ రెడ్డి చేరిక సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ టికెట్ రానివారు నిరాశ చెందవద్దని, సర్వే ప్రకారమే టిక్కెట్లు దక్కుతాయని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం సాధించడమే లక్ష్యంగా కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ ఫ్యామిలీ దేశంలోనే అత్యంత దోపిడీ పాలన





సాగిస్తోందన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు రెండూ తోడు దొంగలేనన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ మాట్లాడుతూ తెలంగాణ నినాదంతో పదేళ్లుగా కేసీఆర్ దోపిడీ పాలన సాగించారని ఆరోపించారు. సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే ఉన్నాయన్నారు. సర్కారు ఇచ్చే రుణమాఫీ కేవలం వడ్డీ కే సరిపోతుందని, ఆయన చేసేది రుణ మాఫీ కాదని, వడ్డీ మాఫీ మాత్రమేనని వ్యాఖ్యానించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి గంజాయి వ్యాపారం చేస్తుంటే ఢిల్లీ లో ఎమ్మెల్సీ కవిత సారాయి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్ముతో ఎమ్మెల్యేలు కేసీఆర్ కు కప్పం కడుతున్నారని, అధికార పార్టీ నేతలు ఆర్టీసీ ఆస్తులు కబ్జా చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ నైజాం పాలన సాగిస్తున్నారని, ఎన్నికలు వస్తున్నాయని హామీలు గుప్పిస్తున్నారన్నారు. ఓట్ల కోసం బీజేపీ మత విద్వేషాల రెచ్చగొడుతోందని, కాంగ్రెస్ పథకాలనే బీఆర్ఎస్ కాపీ కొడుతోందని వ్యాఖ్యానించారు. ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని, ఈ నేపథ్యంలో విబేధాలు పక్కన పెట్టి నాయకులంతా అధికారమే లక్ష్యంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిల తో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చెన్నూరుకు పట్టిన శని బాల్క సుమన్

### నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్

మంచిర్యాల, ఆగస్టు 3 (మనం న్యూస్): చెన్నూరు నియోజకవర్గానికి శనిలా పట్టిన ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆయన ఊరికి పంపించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ వ్యాఖ్యానించారు. అన్నపూర్ణగా ఉన్న చెన్నూరు నియోజకవర్గాన్ని ఆగం చేసింది బాల్క సుమనేనన్నారు. గురువారం చెన్నూరు నియోజకవర్గం భీమారం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి సుమన్ ను తరిమి కొడితే తప్ప ఇక్కడ ప్రజలకు విముక్తి లేదన్నారు. అన్నపూర్ణగా వున్న చెన్నూరు ను అన్నమో రామచంద్రా అనే పరిస్థితికి తీసుకువచ్చింది సుమన్ కాదా అని, మూడు పంటలు పండే వ్యవసాయ భూములను ముంపు ప్రాంతాలుగా మార్చింది తెలంగాణ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ రైతుల కడుపు కోతకు కారణం అవుతుందన్నారు. సుమన్ కి నిజాయతీ ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధికి దూరం చేసినందుకు ఇక్కడ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుమన్ సైరన్ వేసుకొని తిరిగే రోడ్లు రెండు మూడు కిలోమీటర్లు బావుంటే అభివృద్ధి కాదు అని, సైరన్ వాహనాలు, పోలీస్ బలగాలు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు లేకుండా ఒక్క సారి ప్రజల్లోకి వెళ్ళాలని, ప్రజలతో మమేకమై వారి కష్టాలు తెలుసుకోవాలని సవాల్ విసిరారు. మండలం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడం ఆనందంగా వుంది అని, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కార్యాలయం లో కూర్చొని పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. రానుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రజల కష్టాలు త్వరలో తీరనున్నాయి అని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి కృషి చేసిన నాయకులకు గుడిమల్ల వెంకటేశ్వర్లు, దుర్గం లాజర్, రవీందర్, మంతెన సమ్మన్న, లింగస్వామి అభినందించారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన నాయకులకు మందమర్రి మండల బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపతి రాజయ్య, మండల అధ్యక్షుడు కడారి జీవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, చెన్నూర్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# నిజామాబాద్

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



ఆర్మూర్, ఆగస్టు 3 (మనం న్యూస్ ): రైతులకు రుణమాఫీ అమలు చేయడాన్ని హర్షిస్తూ ఫతేపూర్ గ్రామ సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి లింబాద్రి, ఎంపిటిసి సభ్యులు, గ్రామస్థులు కలిసి సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, గ్రామ రైతులు, సిఎం, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



రామడుగు, ఆగస్టు 3 (మనం న్యూస్): రాష్ట్రంలోని రైతులకు లక్ష రూపాయల రైతు బంధు వర్తింపజేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనను హర్షిస్తూ గురువారం మండల కేంద్రంలోని రైతులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్ రావు, రైతుబంధు జిల్లా సమితి సభ్యులు వీర్ల సంజీవరావు, మాజి సర్పంచ్ వీర్ల రవీందర్ రావు, ఎంపిపి కలిగేటి కవితా లక్ష్మణ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి ,పార్టీ అధ్యక్షుడు గంటల జితేందర్ రెడ్డి ,ఎంపిటిసిలు నరేందర్ రెడ్డి మహేందర్ ,నాయకులు జగన్మోహన్ గౌడ్ , మాజీ ఎంపీపీ మారుకొండ కిష్టారెడ్డి ,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు నులిపురుగుల మాత్రల పంపిణీ



కోరుట్ల, ఆగస్టు 3 (మనం న్యూస్): నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని ఐలాపూర్ అనుబంధ గ్రామమైన కిషన్ రావుపల్లి అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో నులి పురుగుల మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎన్.భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్ విజయ, అంగన్వాడీ ఆయా మున్నాబి తదితరులు పాల్గొన్నారు.